
# మానసిక దివ్యాంగులకు అన్నదానం




**మధిర/మార్చి 18 (జర్నలిస్ట్ వార్త):**మధిర నియోజకవర్గంలో మానసిక దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన కీర్తిశేషులు గంధం మాణికుమారి జ్ఞాపకార్థం ఆమె కుమారుడు, ప్రస్తుతం సౌదీ అరేబియాలో ఉన్న గంధం సంజీవ్ కుటుంబ సభ్యుల తరపున ఈ సేవా కార్యక్రమం చేపట్టారు.మధిరలోని మదర్ థెరిస్సా సేవాసదనం మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో సంజీవ్ కుటుంబ సభ్యులు అన్నవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడలు మాధురి, మనవరాలు అవ్య, మనవడు ఆధ్య పాల్గొన్నారు. మాణికుమారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని దివ్యాంగ పిల్లలతో కలిసి ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమానికి పాలపర్తి ఉషారాణి ప్రోత్సాహం అందించగా, మాణికుమారి జ్ఞాపకార్థం దివ్యాంగులతో అన్నం పంచుకున్న సంజీవ్ కుటుంబానికి సేవాసదనం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# హామీలు అమలు చేయాలి.. - బీజేపీ మెమోరాండం



**సత్తుపల్లి/మార్చి 18 (జర్నలిస్ట్ వార్త):**
ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ సత్తుపల్లి టౌన్ శాఖ నాయకులు తహసీల్దార్‌కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు అనేక హామీలు ఇచ్చి ప్రజల నమ్మకం పొందిందని, కానీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. బూటకపు హామీలతో ప్రజలను తప్పుదారి పట్టించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి హామీల అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వృద్ధాప్య, వితంతు పెన్షన్లను రూ.4 వేలుకు పెంచడం, రైతు భరోసా నిధులను విడుదల చేయడం, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం, ఉచిత కరెంట్ అమలు, గ్యాస్ సబ్సిడీని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం వంటి అంశాలను ప్రస్తావించారు. అదేవిధంగా మహిళలకు రూ.2,500, నిరుద్యోగులకు రూ.2,000 ఆర్థిక సహాయం, ఆడపిల్లల పెళ్లికానుకగా తులం బంగారం హామీ అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ టౌన్ అధ్యక్షుడు బానోత్ విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్ర, ప్రధాన కార్యదర్శి మందా శివ యాదవ్, ఉపాధ్యక్షులు ఆచంట సుబ్రహ్మణ్యం, కార్యదర్శి జోనబోయిన కార్తీక్ యాదవ్, నాగ మౌనిక, వంశీకృష్ణ చారి, తొర్లపాటి సాయి వర్ధన్, బట్టి శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

# తాటికొండ దుర్గామాత ఆలయంలో ఘనంగా పంచామృత అభిషేకం



**స్టేషన్ ఘన్పూర్/మార్చి 18 (జర్నలిస్ట్ వార్త) :**
మండలంలోని తాటికొండ గ్రామంలో గల శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా విశ్వవసునామ సంవత్సర ఫాల్గుణ మాస బహుళ అమావాస్య సందర్భంగాగ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థా నం ఆలయ అర్చకుడు జీడికంటి వరుణాచా ర్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృ త అభిషేకం, నిత్య అర్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ కనకదుర్గ అమ్మ వారి దేవాలయానికి వచ్చి అభిషేక అర్చన కార్య క్రమంలో పాల్గొని, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీ కనకదుర్గ పరమేశ్వరి అమ్మవారి కృపకు పాత్రులయారు.భక్తులు తామ కోరిన కోరికలు నెరవేరాలని అమ్మవారిని ప్రత్యేకం గా దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నా రు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ అమ్మవారి ధర్మకర్తల మండలిసభ్యులు,తాటికొండ గ్రామ ప్రజలకు, అన్ని కులసంఘాల పెద్దలు, యువ కులకు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మత సమరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

## ...స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**స్టేషన్ ఘన్ పూర్/నవంబర్ 18(జర్నలిస్ట్ వార్త) :**
ఆత్మీయ మత సమరస్యానికి ప్రతీక రంజాన్ పండుగఅని,భారతదేశంలోఎన్నో ప్రాంతాలు, మతాలు, కులాలు ఉన్నప్పటికీ సోదర భావం తో కలిసిమెలిసి ఉంటున్నాం అంటే అది డాక్ట ర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితోనే అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.పవిత్రరంజాన్ మాసన్ని పురస్కరిం చుకొని ముస్లిం సోదరుల కోసం స్టేషన్ ఘన పూర్ పట్టణ కేంద్రం శివునిపల్లి లోని కే ఆర్ గార్డెన్స్ లో అధికారికంగా ఏర్పాటు చేసిన దావత్ ఏ ఇఫ్తార్ కు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు పండ్లు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత భక్తి శ్రద్దలతో పవిత్ర రంజాన్ ఉపవాసదీక్షలు చేస్తున్న ముస్లింసోద ర సోదరిమను లందరికి రంజాన్ శుభాకాంక్ష లు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలోఉండే ముస్లింసోదరుల కోసం ఏర్పాటుచేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సమరస్యానికి ప్రతీకఅని తెలిపారు.సమాజం లో సోదర భావాన్ని పెంపొందించే గొప్ప పండుగ రంజాన్ పండుగ అని పేర్కొన్నారు. రంజాన్ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తిం చి అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత దేశం ఒక గొప్ప సంస్కృతి, ప్రజాస్వా మ్య దేశమని అన్నారు.భిన్నత్వంలో ఏకత్వం గా అన్నిమతాలు,కులాలు కలిసి సహాజీవనం చేయడం భారతదేశ గొప్పతనమని పేర్కొన్నా రు. ఇతర దేశాలలో మత, వర్గ వైశమ్యాలతో ఏవిధంగా గోడవలు జాతుగుతున్నాయో మనం దరికీ తెలుసనీ అన్నారు. భారత దేశం లో ఎన్నో ప్రాంతాలు,మతాలు, కులాలు ఉన్న ప్పటికీ అందరం కలిసి మెలిసిఉంట్టున్నామం టే అది డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన గొప్ప రాజ్యాంగ స్ఫూర్తితోనే స్పష్టం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఒకరి మతాన్ని ఒకరు గౌరవించాల్సిన అవస రం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మరొ కసారి ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో వెంకన్న, మైనారిటీశాఖ అధి కారులు, తహసీ ల్దార్లు, ఎంపిడివోలు, ఇతర అధికారులు, ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు.

-బానోత్ హరిప్రియ నాయక్.



**బయ్యారం/మార్చి 18.(జర్నలిస్ట్ వార్త):**
నియోజకవర్గ ప్రజలకు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ ప్రజలకు,పార్టీ శ్రేణులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యవసాయ రంగంగా పరిగణించే ఈ ఉగాది పండుగ రైతన్న జీవితంలో సుఖసంతోషాలతో జీవిస్తూ,పచ్చని పాడిపంటలతో ఇల్లందు నియోజకవర్గ రైతాంగం వర్ధిల్లాలని కోరారు.శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సంవత్సరం ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరికీ ఇంట సుఖసంతోషాలు వెలివేరుస్తూ భోగభాగ్యాలతో వర్ధిల్లాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# గంజాయి సేవిస్తున్న నలుగురి అరెస్టు

## - బోడా గుట్ట వద్ద పట్టుకున్న పోలీసులు

## - 60 గ్రాముల గంజాయి స్వాధీనం



**ఐనవోలు/మార్చి18(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని బోడా గుట్ట సమీపంలో గంజాయి సేవిస్తున్న నలుగురు వ్యక్తులను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. ఐనవోలు ఎస్ఐ పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం. బోడా గుట్ట ప్రాంతంలో కొందరు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారన్న నమ్మదగిన సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు.
ఈ తనిఖీల్లో గంజాయితో పట్టుబడిన ఐనవోలు గ్రామానికి చెందిన జన్ను ప్రణీత్ కుమార్, కొత్తూరు భాను ప్రసాద్, జంపాల లక్ష్మణ్ సాయిలతో పాటు మరో మైనర్ (జువైనల్)ను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 60 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ వేల్లడించారు. నిందితులపై కేసు నమోదు చేసి, బుధవారం కోర్టుకు తరలించినట్లు పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్ఐ శ్రీనివాస్ హితవు పలికారు. గంజాయి విక్రయించినా, సేవించినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మండలంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# ఆర్థిక వ్యామోహంలో ఆత్మీయతల చితి

కట్టుకున్నవాడి కోపాన్ని ఓర్చలేక.. పరాయి వాడి సాన్నిహిత్యం కోరుకోవడం పరిష్కారం కాదు, అది పతనం. విలాసాల వేటలో విలువలని వదులుకుంటున్న ప్రస్తుత సామాజిక స్థితి.
నేటి ఆధునిక సమాజంలో పవిత్రమైన పెళ్లి బంధం ఒక వ్యాపార ఒప్పందంగా మారుతోంది. గతంలో భార్యాభర్తల మధ్య గొడవలు జరిగినా, అది ఆ నాలుగు గోడల మధ్యే సర్దుమణిగేది. నేడు, ఆ చిన్నపాటి అలకలు, కోపాలు. అక్రమ సంబంధాలకు పునాదులు వేస్తున్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి జీవితాల్లో ఆర్థిక అహంకారం, విలాసవంతమైన జీవనశైలి పట్ల పెరుగుతున్న అతివ్యామోహం పచ్చని సంసారాలను వల్లకాడుగా మారుస్తున్నాయి.

## అదుపు తప్పుతున్న అహం.. కనుమరుగవుతున్న కరుణ

భర్త కోపిష్టి కావచ్చు, లేదా పని ఒత్తిడిలో విసుగు చెందవచ్చు. ఒక గృహిణిగా, జీవిత భాగస్వామిగా ఆ కోపం వెనుకున్న కారణాన్ని వెతకాలి. మమకారంతో అతడిని మార్చుకోవాలి తప్ప, ఆ కోపాన్ని ఒక సాకుగా చూపి పరాయి పురుషుడితో పక్క పంచుకోవడం సమర్థనీయం కాదు.



అహంకారం నెత్తికెక్కిన చోట ప్రేమకు తావుండదు. భర్త సంపాదన చాలలేదని లేదా అతను తనను పట్టించుకోవడం లేదనే సాకుతో, ఇతరుల దగ్గర ప్రేమను భిక్షగా అడుక్కోవడం వల్ల కలిగేది క్షణికానందమే. కానీ కోల్పోయేది జీవితాంతం. నిలిచే గౌరవం, పవిత్రత.

## విలాసాల వేటలో విలువ లేని బంధం

నేడు అక్రమ సంబంధాలకు ప్రధాన కేంద్రబిందువు ఆర్థిక వ్యవస్థ. పక్కవాడికి కారు ఉంది, ఎదుటింటి వారికి నగలు ఉన్నాయన్న అసూయతో ప్రారంభమయ్యే ఈ పరుగు. చివరకు నైతిక పతనానికి దారితీస్తోంది. లగ్జరీ లైఫ్ కోసం కట్టుకున్న వాడిని మోసం చేస్తూ, ఆర్థిక ప్రయోజనాలు ఇచ్చే వ్యక్తికి దాసోహమవడం మన సంస్కృతికే మచ్చ. క్షణికావేశంలో తీసుకునే వివాహేతర సంబంధ నిర్ణయం చివరకు ఆత్మహత్యలకో, హత్యలకో దారితీస్తోంది.
తల్లిదండ్రుల అక్రమ సంబంధాలు పిల్లల పాలిట శాపంగా మారుతున్నాయి. వారిలో కలిగే న్యూనతాభావం వారి జీవితాంతం వెంటాడుతుంది.

## సహనం - అవగాహన

జీవితం అంటే కేవలం ఏసీ గదులు, ఖరీదైన కార్లు మాత్రమే కాదు. కష్టసుఖాలను పంచుకోవడమే అసలైన దాంపత్యం. భర్తలో లోపాలు ఉంటే సర్దుబాటు చేసుకోవాలి. ఆత్మీయతతో అతడిని మంచి దారిలోకి తెచ్చుకోవాలి. తన దగ్గర ఉన్నదానితో సంతోషంగా ఉండటం అలవాటు చేసుకోవాలి. పరాయి వాడి ఆస్తి మీదో, అందం మీదో, తాత్కాలిక ప్రేమ కోసంమో,
ఆశ పడటం ఆత్మవంచనే అవుతుంది. మనస్పర్థలు వచ్చినప్పుడు మౌనం కంటే సంభాషణే మేలు. సమస్యను పరిష్కరించుకోవాలి, దాన్ని బయటి వ్యక్తులకు ఆయుధంగా అవ్వకూడదు. డబ్బుతో సౌకర్యాలను కొనవచ్చు కానీ శాంతిని కాదు. అక్రమ సంబంధాలు ముళ్లబాట వంటివి. అడుగు పెడితే రక్తమోడటం ఖాయం. భార్యాభర్తలు ఒకరినొకరు గౌరవించుకుంటూ, ఎదుటివారి ఆర్థిక స్థితితో పోల్చుకోకుండా జీవించినప్పుడే కుటుంబం అనే నౌక సురక్షితంగా ఒడ్డుకు చేరుతుంది. ఇప్పటికైనా అహంకారాన్ని వీడదాం. అనుబంధాన్ని నిలబెట్టుకుందాం.



సీనియర్ జర్నలిస్ట్ బిర్రు కరుణాకర్.
సెల్ నంబర్ 9701249103

